పాఠశాలల్లో అలంకారప్రాయంగా 'శుద్ధజలం'

42 పాఠశాలల్లో మూలనపడ్డ ప్యూరిఫైయర్లు

కలుషిత నీటితో విద్యార్థుల అవస్థలు

పట్టించుకోని ఇంజనీర్లు.. చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు



నందవరం, నవంబర్ 11 (తెలుగుప్రభ): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న ప్రభుత్వ సదుద్దేశం క్షేత్రస్థాయిలో నీరుగారిపోతోంది. నందవరం మండల పరిధిలోని 42 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారి దర్శనమిస్తున్నాయి. మండల వ్యాప్తంగా నాలుగైదు బడుల్లో తప్ప, మిగిలిన ఏ ఒక్క పాఠశాలలోనూ ఈ యంత్రాలు పనిచేయడం లేదు. ఫలితంగా విద్యార్థులు అనివార్యంగా కలుషిత నీటినే తాగాల్సి వస్తోంది.

మరమ్మతులు లేక మూలనపడ్డ యంత్రాలు

పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్లు నెలల తరబడి మొరాయిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. నిర్వహణ లోపం, పైపుల లీకేజీలు, సాంకేతిక సమస్యలతో యంత్రాలు నిలిచిపోయాయి. మరమ్మతుల నిమిత్తం సంబంధిత ఇంజనీర్లకు ఎన్నిసార్లు సమాచారం అందించినా వారు పాఠశాలల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని పలువురు ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు. దీంతో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన ప్లాంట్లు కేవలం అలం కారప్రాయంగా మారి తుప్పుపడుతున్నాయి.

కలుషిత నీరే గతి.. రోగాల బారిన విద్యార్థులు

ప్యూరిఫైయర్లు పనిచేయకపోవడంతో స్థానికంగా సరఫరా అయ్యే సాధారణ నీటినే విద్యార్థులకు ఉపాధ్యాయులు పంపిణీ చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలం, వాతావరణ మార్పుల సమయంలో ఈ నీరు తీవ్రంగా కలుషితమవుతోంది. సరైన శుద్ధి లేని నీటిని తాగడం వల్ల చిన్నారులు తరచూ వైరల్ జ్వరాలు, వాంతులు, విరేచనాలు వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురై తరగతులకు గైర్హాజరవుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం

కళ్లముందే చిన్నారుల ఆరోగ్యం క్షీణిస్తున్నా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం చేతులు దులుపుకోవడం తప్ప యంత్రాల పునరుద్ధరణకు పటిష్ట చర్యలు చేపట్టడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, మొరాయించిన ప్యూరిఫైయర్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

శ్రీశైల ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపారాధనలు





శ్రీశైలం, నవంబరు 11 (తెలుగుప్రభ): కార్తీకమాసం సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. జ్యోతిర్లింగ క్షేత్రంగా, అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతున్న శ్రీశైల మహాక్షేత్రానికి కార్తీకమాసం తొలి రోజుల నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయం ఎదుట పలువురు భక్తులు కుటుంబ సమేతంగా కార్తీక దీపారాధనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ముందు ప్రత్యేకంగా ముగ్గులు వేసి, పూలు, పండ్లు, అరటిపండ్లు, తమలపాకులతో పూజా సామగ్రిని ఏర్పాటు చేసుకుని మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగించారు. శివనామస్మరణ చేస్తూ భక్తిశ్రద్ధలతో దీపారాధనలు నిర్వహించి స్వామివారిని కొలిచారు. పలువురు దంపతులు కలిసి పూజల్లో పాల్గొని, కార్తీక దీపాలను వెలిగిస్తూ తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను ప్రార్థించారు. ఆలయం ఎదుట భక్తులు సామూహికంగా నిర్వహించిన దీపారాధనలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్తీకమాసంలో శ్రీశైలానికి విచ్చేసిన భక్తులు స్వామివారి దర్శనంతో పాటు ఇలాంటి ప్రత్యేక పూజల్లో పాల్గొంటూ భక్తిభావాన్ని చాటుకున్నారు.

భరతనాట్యం.. నయనానందం



మంత్రాలయం, నవంబర్ 11 (తెలుగుప్రభ): కళాకారులు తుంగా తీరంలో కళాకారుల ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను నాయనానందంలో ముంచెత్తింది. వైష్ణవి నాట్యాలయం కళాకారులు దక్షిణ కన్నడ జిల్లా పుత్తూరు కు చెందిన ప్రముఖ భరత నాట్య కళాకారిణి విధూషి శ్రీమతి యోగీశ్వరి జయ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైష్ణవి నాట్యాలయం నుంచి పదిమంది భరతనాట్య కళాకారులతో ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను ఎంతగానో అలరించింది. శ్రీ మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాదన మనె కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ వాధిరాజాచార్, సంచాలకులు పద్మనా భచార్ సమక్షంలో గురు చరణ అర్పితం కార్యక్రమంలో భాగంగా శివస్తుతి, రామస్తుతి, దేవీస్తుతి, పుష్పాంజలి, తిల్లానా కీర్తనలకు భరత నాట్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రతీక, వైష్ణవి, భార్గవి, హర్షిత, అర్పిత, ప్రణీత, అభిజ్ఞ తదితరకళాకారులు భరత నాట్యం ప్రదర్శించారు. కళాకారుల భరత నాట్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు కళాకారులకు ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

భరతనాట్య కళాకారులకు పీఠాధిపతి ఆశీర్వాదం

మంత్రాలయం, నవంబర్ 11 (తెలుగుప్రభ): ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయంలో బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భరతనాట్య కళాకారులను పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. రాఘవేంద్ర స్వామి యజ్ఞమంటపంలో భరతనాట్య కళాకారుల ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. పీఠాధిపతి ఆశీర్వాదంతో కళాకారులు భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శించారు. రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.



యువజన కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

యువత భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీయే భరోసా



డోన్, నవంబర్ 11 (తెలుగుప్రభ): డోన్ పట్టణ రాజకీయాల్లో యువజన కాంగ్రెస్‌లోకి భారీగా యువత చేరడం చర్చనీయాంశంగా మారింది. యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేయడంతో పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం యువజన కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తెలుగు విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి. హుమయున్, జి. ఆంజనేయులు (విక్రం) తదితరులు యువజన కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువతలో రాజకీయ చైతన్యం పెంపొందించడం, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం, యువతకు సముచిత ప్రాధాన్యత కల్పించడం వంటి అంశాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. అనంతరం తెలుగు విజయ్ కుమార్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు అని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. యువతలో ఉన్న శక్తి, ఆలోచనా విధానం, నాయకత్వ లక్షణాలను సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత తమ హక్కుల కోసం ప్రశ్నించడం నేర్చుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.యువతకు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచేందుకు, సమస్యలపై పోరాడేందుకు యువజన కాంగ్రెస్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ఉపాధి అవకాశాల కొరత, విద్యా రంగంలో సమస్యలు వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాల్సిన పాలకులు యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను నిర్లక్ష్యం చేయడం వల్ల వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతోందని విమర్శించారు. యువతకు సరైన మార్గదర్శకత్వం, సముచిత అవకాశాలు, ఉపాధి భరోసా కల్పించే అంశాలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలుగు విజయ్ కుమార్ పేర్కొన్నారు. యువత పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్‌లో చేరి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డోన్ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేసి, యువత సమస్యలపై ఉద్యమాలు చేపడతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ప్రదీప్ రాయల్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, నాయకులు సుబ్బు యాదవ్, అలీ ఖాన్, భారతి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీమఠం హుండీ ఆదాయం రూ. 2.76 కోట్లు

మంత్రాలయం, నవంబర్ 11 (తెలుగుప్రభ): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం హుండీ ఆదాయం రూ 2.76 కోట్ల సమకూరినట్లు మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబర్ నెల 23 నుంచి నవంబర్ నవంబర్ 10.వ తేదీ వరకు 19 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు ప్రారంభిచామన్నారు. శ్రీమఠం రాజ్యాంగణ భవనంలో బుధవారం లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అయింది. నగదు రూ 2,68,66,655లు కాగా చిల్లర నాణేలు రూ 7,96,300 మొత్తం రూ 2,76,62,955 సమకూరినట్లు మేనేజర్ తెలిపారు.

స్వాధీనత ప్రకటన - (స్థిరాస్తి కోసం) నిబంధన 8-(1)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది) (ఐఐఎఫ్ఎల్- హెచ్ఎఫ్ఎల్) యొక్క ఈ దిగువ సంతకందారు నోటీసులో తెల్పిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా ఈ దిగువ తెల్పిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలకు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీస్ జారీ చేశారు. సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు సెక్షన్ 13(4) క్రింద ఆయనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ దిగువ తెల్పిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా ఈ దిగువ తెల్పిన మొత్తం మరియు దానిపైన వడ్డీ కోసం **"ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్"** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. రుణగ్రహీత అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు అయిన ఖర్చులతో కలిపి అమ్మకం కోసం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీ లోగా ఏ సమయంలోనైనా బకాయిలు చెల్లిస్తే సెక్యూర్డ్ అస్తులు **"ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్"**చే విక్రయించబడవు లేదా బదిలీ చేయబడవు. సెక్యూర్డ్ అస్తులు బదిలీ లేదా అమ్మకం కోసం **"ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్"** చే తదుపరిచర్య తీసుకోదు.

రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు) పేరు	సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ	రావలసిన బకాయి మొత్తం (రూ.)	డిమాండ్ ప్రకటన తేది	స్వాధీనత తేది
శ్రీమతి దొంతల రాధిక శ్రీ దొంతల శ్రీనివాసులు రాధిక మాన్షన్ వర్క్ (ప్రాస్పెక్ట్ నెం ఐఎల్ 10593713)	ఇండియా, ఆంధ్రప్రదేశ్, 524309, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, చేజర్ల మండలం, అరుంధతి మాముదురు పంచాయతీ ఏరియా లో సర్వే నెం. 324-2 తో గల యావదాస్తి. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం: ఏరియా విస్తీర్ణం, ఆస్తి ఏరియా: 680. సరిహద్దులు: ఉత్తరం: చేజెర్ల రమణమ్మ ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు, తూర్పు: గరికిపాటి మాధవి ఇల్లు, పడమర: గుడి ప్రసాద్ ఇల్లు.	రూ. 2,83,945/- (రెండు లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)	08-05-2026	06-11-2026
శ్రీమతి షహీదా షేక్ శ్రీ జమీర్ బాషా షేక్ షహీదా టైలరింగ్ (ప్రాస్పెక్ట్ నెం ఐఎల్ 10349813)	ఆంధ్రప్రదేశ్, 524322, నెల్లూరు జిల్లా, ఆత్మకూరు మండలం మరియు గ్రామంలో సర్వే నెం. 28లో ప్లాట్ నెం. 255 తో గల యావదాస్తి. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం: ఏరియా విస్తీర్ణం, ఆస్తి ఏరియా: 450. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 254, దక్షిణం: ప్లాట్ నెం. 256, తూర్పు: రోడ్డు, పడమర: ఖాళీ సైట్.	రూ. 2,46,609/- (రెండు లక్షల నలభై ఆరు వేల ఆరు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)	09-06-2026	06-11-2026
శ్రీమతి గంగపట్ల బుజ్జమ్మ శ్రీ గంగపట్ల చినహజరత్ బుజ్జమ్మ డైరీ ఫామ్ (ప్రాస్పెక్ట్ నెం ఐఎల్ 10896644)	ఆంధ్రప్రదేశ్, 524228, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, వింజమూర్ మండలం మరియు గ్రామంలో సర్వే నెం. 594-2 లో డోర్ నెం. 20-51 తో గల యావదాస్తి. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం: ఏరియా విస్తీర్ణం, ఆస్తి ఏరియా: 1660. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: గంగపట్ల చిన్నయ్య ఇల్లు, పడమర: గంగపట్ల రవణమ్మ ఇల్లు.	రూ. 2,24,481/- (రెండు లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఒకటి రూపాయలు మాత్రమే)	09-04-2026	06-11-2026

తదుపరి వివరాల కోసం అధీకృత అధికారి **బ్రాంచ్ కార్యాలయం:** సాయిబాబా ఆలయం, స్వతంత్ర పార్క్ స్ట్రీట్, గాంధీ బొమ్మ, సెంటర్, పొగతోట, నెల్లూరు - 524002 లేదా **కార్పొరేట్ కార్యాలయం:** ప్లాట్ నెం.98, ఫేజ్-IV, ఉద్యోగ్ విహార్, గుర్‌గావ్, హర్యానాను సంప్రదించవచ్చును.

ప్రదేశం: నెల్లూరు, తేది: 12-11-2026 సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

టీడీపీలోకి వైసీపీకి నేతలు



కోసిగి, నవంబర్ 11 (తెలుగు ప్రభ): కోసిగి మండలం సాతనూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ శ్రీ ఎన్.రామకృష్ణ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరిజన వీరేష్, హరిజన దొరస్వామి, హరిజన ప్రభు, హరిజన సుందర్ రాజ్, హరిజన యేసయ్య, దాసరి భీమయ్య, హరిజన పెద్ద భీమయ్య, హరిజన సల్మాన్, బోయ హుసేని తదితరులతో పాటు దాదాపు 10 కుటుంబాల వారు టీడీపీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో సాతనూరు టిడిపి నాయకులు నాగేంద్ర, రామిరెడ్డి,రాజశేఖర్, వెంకటేష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వార్షిక సమావేశం

రైతుల సమస్యలు, బోర్డు తీర్మానాలపై కీలక చర్చలు



డోన్, నవంబర్ 11(తెలుగుప్రభ): విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్పొరేషన్ 48వ వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన సమావేశంలో కార్పొరేషన్ అభివృద్ధి, విత్తనోత్పత్తి రంగానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సీడ్స్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అవసరాలు, విత్తనాల ఉత్పత్తి, సరఫరా, రైతులకు అందుతున్న సేవలు వంటి అంశాలు సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. అదే విధంగా కార్పొరేషన్ భవిష్యత్ కార్యాచరణ, సంస్థ అభి వృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, బోర్డు తీర్మానాలపై సభ్యులు చర్చించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కార్పొరేషన్ కార్యకలాపాలను మరింత సమర్థవం తంగా ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధించిన అంశాలకు సమావే శంలో ప్రాధాన్యత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బోర్డు సభ్యులతో పాటు సీడ్స్ రైతులు, వాటాదారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఏ. సిరి



కర్నూలు కలెక్టరేట్, నవంబర్ 11 (తెలుగుప్రభ): జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు స్టేజ్–1 అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సీసీటీవీ, వీడియోగ్రఫీ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు మూడు నుంచి నాలుగు ప్రత్యేక కౌంటర్లు, అభ్యర్థుల సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద జనసందోహాన్ని నియంత్రించడంతో పాటు షామియానాలు, కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పోలింగ్‌కు సంబంధించిన స్టాట్యూటరీ, నాన్‌స్టాట్యూటరీ మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, గ్రీన్ పేపర్ సీల్స్‌ను ముందుగానే తనిఖీ చేసుకోవాలన్నారు. పంపిణీ కేంద్రాల్లో తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేసేటప్పుడు అవసరమైన దానికంటే 20 శాతం అదనంగా ఆహారం సిద్ధం చేయాలన్నారు. టోకెన్ విధానం ద్వారా క్రమబద్ధంగా భోజనం పంపిణీ చేయాలని, ఆహార నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ ముగింపు సమయానికి క్యూ లైన్‌లో ఉన్న చివరి ఓటరు వరకు ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు. ఓటర్ల గుర్తింపునకు ఎన్నికల సంఘం సూచించిన ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. సీనియర్ సిటిజన్లు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతాన్ని యాప్‌లో నమోదు చేయాలని, సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభించేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి డబుల్ లేదా ట్రిపుల్ కౌంటింగ్ టేబుళ్లు ఏర్పాటు చేసి, మొదటి రౌండ్ నుంచే అత్యంత జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు, ఏజెంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై స్పష్టత కల్పించాలన్నారు. రీ కౌంటింగ్ అభ్యర్థనలు వచ్చినప్పుడు ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని, కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను సాయంత్రం 5 నుంచి 5.30 గంటలలోపు, సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్‌ను సాయంత్రం 6 గంటలలోపు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.

ఎన్నికల విధుల్లో ఆర్ఓలదే కీలక బాధ్యత

ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు కీలక బాధ్యత వహిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిబ్బంది విధులకు అందుబాటులో ఉండేలా చూడాలని, సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ తరగతుల నోడల్ అధికారి నరసింహారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడి చుట్టూ ముళ్లకంప.. పక్కనే పెంటకుప్ప

అడవిని తలపిస్తున్న పూలచింత జెడ్పీ ఉన్నత పాఠశాల పరిసరాలు

ముళ్లపొదల్లోకే బహిర్భూమికి.. విషపురుగుల భయంతో విద్యార్థులు

పట్టించుకోని ఉపాధ్యాయులు, అధికారులు.. తల్లిదండ్రుల తీవ్ర ఆగ్రహం



నందవరం, నవంబర్ 11 (తెలుగు ప్రభ): విద్యాలయాలు విద్యార్థుల భవిష్య త్తును తీర్చిదిద్దే పవిత్ర దేవాలయాలు కావా లి.. కానీ నందవరం మండల పరిధిలోని పూలచింత గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుస్థితి చూస్తే మాత్రం అదొక బడిలా కాకుండా చిట్టడవిని తలపిస్తోంది. పాఠశాల ప్రాంగణం చుట్టూ విపరీతంగా పెరిగిన ముళ్లకంప పొదలు, స్థానికులు ఏర్పాటు చేసుకున్న పశువుల పేడ దిబ్బలు దర్శనమిస్తున్నాయి. పాఠశాలలో కనీస మౌలి క వసతులు కరువై, అపరిశుభ్ర వాతావరణం రాజ్య మేలుతుండ టంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముళ్లపొదల్లోకే మలవిసర్జన.. ప్రాణాలకు ముప్పు

పాఠశాలలో సరైన మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో విద్యార్థినీ విద్యార్థులు రోజువారీ కాలకృత్యాలు తీర్చుకోవడానికి బడి చుట్టూ ఉన్న ప్రమాదకరమైన ముళ్లపొదల్లోకి వెళ్లాల్సి వస్తోంది. ఆ దట్టమైన ముళ్ళకంపల్లో తేళ్లు, పాములు, విషపురుగులు పొంచి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని చిన్నారులు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఆడపిల్లల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. పాఠశాల పరిసరాల్లోనే స్థానికులు పశువుల విసర్జన (పెంట దిబ్బలు) డంప్ చేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతోంది. ఆ చెత్తకుప్పల నుంచే లక్షలాదిగా ఈగలు, దోమలు, సూక్ష్మక్రిములు వ్యాపిస్తున్నాయి. విద్యార్థులు ఆ పెంటదిబ్బల పక్కనే, దుర్వాసన నడుమే మధ్యాహ్న భోజనం చేయాల్సి వస్తోంది. విద్యార్థులు తినే ఆహారంపై ఈగలు ముసురు తుండటంతో ఆ కలుషిత ఆహారాన్ని తిని పిల్లలు తరచూ రోగాల బారిన పడుతున్నారు. కడుపునొప్పి, వాంతులు, విషజ్వరాల బారినపడి చిన్నారుల ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. విద్యార్థులకు చదువు చెప్పడంతో పాటు వారి కనీస వసతులు, ఆరోగ్యం, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించాల్సిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఇవేమీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయమని గ్రామస్తులు మండిపడుతున్నారు. కళ్లెదుటే ఇంతటి దారుణ పరిస్థితులు ఉన్నా, పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) గానీ, ఉపాధ్యాయులు గానీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ట అని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పాఠశాల పరిసరాల్లోని ముళ్లపొదలను తొలగించి, పశువుల పెంటకుప్పలను అక్కడి నుంచి తరలించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.

బ్రాంచ్ ఆఫీస్: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, నెం. 76-8-10/1, ఎఫ్.నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, భవానిపురం, విజయవాడ-520012

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడుతూ రూల్ 8(6) క్రింద)

(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకమునకు)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఈ దిగువ తెలిపిన రుణ ఖాతాకు సంబంధించి ఈ దిగువ ఆస్తులను స్వాధీనం చేసుకుని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన అమ్ముటకు హక్కులు కలిగి ఉన్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1. ఎం. ప్రకాష్ అండ్ బ్రదర్స్, ఎం. ప్రకాష్ అండ్ బ్రదర్స్, డి.నెం.13-3-344/66, గంగమ్మగుడి వీధి తిరుపతి తిరుపతి-517501 ఆంధ్రప్రదేశ్ **మరియు కూడా:** డి.నెం. 13-3-343ఇ, నవాబ్ పేట & జబ్బార్ లే అవుట్, రెవిన్యూ వార్డ్ నెం.13, తిరుపతి-517501. **ముద్దా ప్రకాష్**, డి.నెం. 13-3-343ఇ, నవాబ్ పేట, జబ్బార్ లే అవుట్, తిరుపతి, తిరుపతి-517501, ఆంధ్రప్రదేశ్. **2. ముద్దా మీనాక్షి**, ఇం.నెం. 13-3-343ఇ, నవాబ్ పేట, జబ్బార్ లే అవుట్, తిరుపతి, తిరుపతి 517501, ఆంధ్రప్రదేశ్. **3. ముద్దా సురేష్**, డి.నెం.13-3-343ఇ, నవాబ్ పేట, జబ్బార్ లే అవుట్, తిరుపతి, తిరుపతి-517501, ఆంధ్ర ప్రదేశ్. **4. ఎం.రమేష్**, డి.నెం. 13-3-343ఇ, నవాబ్‌పేట, జబ్బార్ లే అవుట్, తిరుపతి, తిరుపతి-517501, ఆంధ్రప్రదేశ్. **రుణ ఖాతా నెం.5131830, 13892958, 37985957. రావలసిన బకాయి మొత్తం: 10-11-2026 నాటికి రూ. 47,87,054/- (నలభై ఏడు లక్షల ఎనభై ఏడు వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే). సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: --- లేవు.**

స్థిరాస్తి వివరణ: సెక్యూరిటీల షెడ్యూలు-I: తిరుపతి జిల్లా, తిరుపతి ఉపజిల్లా, తిరుపతి అర్బన్ మండలం, నెం.29, తిరుపతి గ్రామ ఖాతాలు, టి.ఎస్.నెం. 4039/1, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, 13వ వార్డు, నవాబుపేట రెసిడెన్షియల్ ఏరియాలో డోర్ నెం. 13-3-343-ఇ (అసెస్‌మెంట్ నెం. 1012002291)తో గల ఆర్‌సిసి ఇల్లు యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు**: ఎం. రవి మరియు ఎస్. సజ్జన్‌కు చెందిన సైట్, **పడమర**: నవాబుపేట రోడ్డు, **తూర్పు**: పి. వెంకటరమణకు చెందిన ఇల్లు, **దక్షిణం**: కె.రఘురామ్, ఇ. బలరామయ్యకు చెందిన సైట్ బి, వీటి మధ్య తూర్పు - పడమర: 51 అ.లు లేదా 15.555 మీటర్లు, ఉత్తరం- దక్షిణం: 172 అ.లు లేదా 5.388 మీటర్లు, విస్తీర్ణం 900 చ.అ.లు లేదా 100 చ.గ.ల సైట్. ఈ సైట్‌లో 900 చ.అ.లతో ఆర్‌సిసితో గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించిన ఇల్లు, 900 చ.అ.లతో ఒకటవ అంతస్తు, 900 చ.అ.లతో రెండవ అంతస్తు, 900 చ.అ.లతో మూడవ అంతస్తు, నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు. వీటితో పాటు డోర్, డోర్ ఫ్రేమ్‌లు, విండోస్, వెంటిలేటర్లు, కరెంట్ సర్వీస్ మీటర్, బోర్, మోటార్, స్టెయిర్‌కేస్ మొ॥గు కలిగి ఉన్నవి.

రిజర్వు ధర	బయానా	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది & సమయం	బయానా ఆఖరి తేది & సమయం
రూ .81,22,400/-	రూ .8,12,240/-	రూ .1,00,000/-	15-12-2026న ఉ. 11 గం॥ల నుండి మ. 12.00ల వరకు	14-12-2026న సా. 06.00 గం॥ల వరకు

టెండరు సహిత వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com పైన టేబుల్‌లో తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడ్డింగ్ ఉంటుంది.

(1) ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www. bankeauctions. com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు దాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్డ్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. 2) ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు లాగిన్ ఐడి & పాస్ వర్డ్ సృష్టించుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ పత్రములు, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొ॥గు వాటి శిక్షణ; డిమానిస్ట్రేషన్ అవసరమైన వారు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/ 21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. 3. ఆసక్తి గల బిడ్డర్లు వేలంపై అస్తులు మరియు బ్రాంచ్‌ని సందర్శించి రుణములు, ఛార్జీలకు సంబంధించి అవసరమైన సమాచారమును పొందవలెను. కొనుగోలుదారులు అన్ని విషయములపై అతనంతట/ఆమెనంతట వారే స్వంతంగా విచారించుకుని థర్డ్ పార్టీ ఆసక్తిని మరియు రుణములను మరియు అదనపు ఛార్జీలను మొ॥గు వాటిపై విచారించుకోవలెను. అన్ని చట్టబద్ధ బకాయిలు అనగా ఆస్తి పన్నును, విద్యుత్ బకాయిలు మరియు ఏదేని ఇతర బకాయిలు ఏమైనా ఉన్నచో, ఆస్తికి అటాచ్ చేసినవి ఉన్నచో విజయవంతమైన బిడ్డర్(లు) / ఔత్సాహిక కొనుగోలుదారు(లు) చెల్లించవలెను. బిడ్ దాఖలకు పూర్వమే పైన తెల్పిన ఆస్తి/ ఆస్తులకు సంబంధించి ఇతర సంబంధిత వివరములు మరియు చెల్లించిన వాటికి సంబంధించి అతను/ ఆమె / వారే స్వంతంగా విచారించుకుని తృప్తి పొందవలసినదిగా బిడ్డర్ (లు) / ఔత్సాహిక కొనుగోలుదారు(లు) లను కోరడమైనది. 4. కాగోరు బిడ్డర్ టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, **చిరునామా: డోర్ నెం. 19-4-121/సి, 2వ అంతస్తు, బిఎం కాంప్లెక్స్, ఎస్‌టివి నగర్, ఐఆర్ బైపాస్ రోడ్డు, బిగ్ బజార్ ప్రక్కన, తిరుపతి-517501. వేలం జరిగే ప్రదేశం: డోర్ నెం. 19-4-121/సి, 2వ అంతస్తు, బిఎం కాంప్లెక్స్, ఎస్‌టివి నగర్, ఐఆర్ బైపాస్ రోడ్డు, బిగ్ బజార్ ప్రక్కన, తిరుపతి-517501 నుండి పొందవచ్చును. 5.** కాగోరు బిడ్డర్ తమ బిడ్డను సీల్డ్ ఎన్వలప్‌లో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్డ్ ఆఫీసర్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన **తేది 14/12/2026న సా. 6.00 గం.లోగా** దాఖలు చేయవలెను. **6.** ఆస్తుల తనిఖీ మరియు ఇతర వివరముల కొరకు ఔత్సాహిక బిడ్డర్లు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, **చిరునామా: డోర్ నెం. 19-4-121/సి, 2వ అంతస్తు, బిఎం కాంప్లెక్స్, ఎస్‌టివి నగర్, ఐఆర్ బైపాస్ రోడ్డు, బిగ్ బజార్ ప్రక్కన, తిరుపతి-517501, కె.కె. రమేష్ (7680993609) & ఎన్. సుదర్శన్ (9441074598) & షేక్ అబ్దుల్ కరీం (9885391224)** ను సంప్రదించవచ్చును. అస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది. **7.** సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన **15.12.2026న ఉ. 10.30 గం॥లకు** తెరవబడతాయి. వీరిని టెండరు సహిత వేలం అమ్మకంగా గుర్తించబడును. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి చెందును. అయినప్పటికీ అమ్మకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ధృవీకరణకు లోబడి ఉంటుంది. **8.** విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. విజేత బిడ్డర్ పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి విజేత బిడ్డర్‌కు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. **9.** అమ్మకం సర్టిఫికెట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. **10.** విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. **11.** విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. **12.** అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/ పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందస్తు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

ప్రదేశం: తిరుపతి, తేది: 10-11-2026 **సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**